ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

బుధవారం 8 మే 2024

అకాల వర్షం... అపార నష్టం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యం నిల్వలు
- పలుచోట్ల విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- నేలరాలిన మామిడి కాయలు





గొల్లపల్లి ఏఎంసీలో తడిసిన ధాన్యం

పెగడపల్లి, మే 7: మండలంలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం అన్నదాతకు కన్నీళ్లు మిగిల్చింది. ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసిపోగా, మామిడి కాయలు నేలరాలాయి. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం పంట అకాల వర్షానికి నీటిపాలు కావడంతో రైతన్నలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దవడంతో పాటు కుప్పల కిందికి నీరు చేరి నీటమునిగాయి. పలు గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన బస్తాలు తడవగా, వాన నీటికి వడ్లు కొట్టుకు పోయి రైతన్నలకు నష్టం వాటిల్లింది. నంచర్ల గ్రామంలో భారీ ఈదురు గాలులకు తాటిచెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో స్తంభం విరి గిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అకాల వర్షానికి నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

మల్యాల: అకాల వర్షంకు మండలంలోని పలు గ్రామాల్లో వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షం నీరు చేరి ధాన్యం తడిచింది. మల్యాల, ముత్యంపేట, రామన్నపేట, తాటిపల్లి, తక్కళ్లపల్లి తదితర గ్రామాల్లో గల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడువగా రైతులు వాటిపై కవర్లు కప్పుకున్నారు. ధాన్యం కొనుగోల్లు నత్తనడకన సాగుతుండడంతో ధాన్యం తడిచి నష్టపోతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

వెల్గటూర్: మండలంలో మంగళవారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం స్వల్పంగా తడిచింది. గాలి జోరుగా వీయడంతో మామిడి కాయలు నేలరాలాయి. వర్షం ఎక్కడ ఎక్కువ పడుతుందో ధాన్యం తడిచి పోతుందోనని రైతులు ఆందోళన చెందారు. ధాన్యం స్వల్పంగా తడవడంతో తలలు పట్టుకున్నారు. దాన్యం కుప్పలు తడు వకుండా కొనుగోలు కేంద్రాలకు ఉరుకులు పరుగులపై వచ్చి కవర్లు కప్పుకున్నారు. వెల్గటూర్‌లో రాష్ట్రం లోనే అత్యధికంగా 47.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో ఆందోళన చెందిన ప్రజలు మంగళవారం కురిసిన జల్లులకు వాతావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు.

గొల్లపల్లి: మండలంలో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం మంగళవారం రైతులకు ఆపార నష్టాన్ని మిగిల్చింది. అకస్మాత్తుగా కురిసిన వర్షానికి ధాన్యం వర్షార్పణం అయింది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. ఆరుగాళం కష్టించి పండించిన పంట నీళ్లపాలు కావడంతో కన్నీళ్లపర్యంతమయ్యారు. అకాల వర్షానికి గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుతో పాటు పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి పోసిన ధాన్యం వర్షానికి తడిసిముద్దయ్యాయి. కొన్ని కేంద్రాల్లో వరి ధాన్యం రాశుల మధ్య నిలిచిన వర్షపు నీటిని రైతులు తొలగించారు. ఒక్క గొల్లపల్లి ఏఎంసీలోనే రవాణా కు నోచుకోకుండా మూలుగుతున్న సుమారు పది వేల ధాన్యం బస్తాలు వర్షానికి తడిసిముద్దవగా, విక్రయానికి పోసిన పది వేల క్వింటాళ్ల మేర ధాన్యం తడిసిపోగా మరో తొమ్మిది వేల క్వింటాళ్ల మేర పాక్షికంగా తడిసినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పలు గ్రామాల్లో ఈదు రుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి నేలకొరిగాయి.

కోరుట్ల రూరల్ : మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షంతో మామిడి నేల రాలింది. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు చల్లబడటంతో ప్రజలకు ఉపశమనం కలిగినట్లయింది. వివిధ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యంపై రైతులు కవర్లు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేశారు.



గాలిదుమారానికి విరిగిపడిన చెట్టు



పెగడపల్లి మండలం ఆరవెల్లిలో తడిసిన ధాన్యం

సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

జగిత్యాల టౌన్, మే 7: సీసీ కెమారాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చునని ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. సీసీ కెమరాల ఏర్పాటుతో కలిగే లాభాలపై వారం రోజులుగా టౌన్ సీఐ వేణు గోపాల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. సమాజం పట్ల సామాజిక బాధ్యతతో ఇంటియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు ముందుకు వచ్చి సీసీ కెమరాల ఏర్పాటుకు తమ వంతుగా రూ. 1.50 లక్షల విరాళాన్ని ఏఎస్పీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, సీఐ వేణుగోపాల్, ఐఎంఏ వైద్యులు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

కార్మికులకు న్యాయం చేస్తాం



ఆర్కె 7 గనిపై మాట్లాడుతున్న వంశీకృష్ణ

శ్రీరాంపూర్, మే 7: పెద్దపల్లి ఎంపీగా తనను గెలిపిస్తే సింగరేణి కార్మికులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ అన్నారు. ఆర్కె 7 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఏఐటీ యూసీ అధ్యక్షుడు సీతారామయ్య హాజరై మాట్లాడారు. పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మాఫీ, సొంతింటి పథకం అమలు చేయిస్తామని, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామన్నారు. కార్మికులు ఐకమత్యంతో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వీరభద్రయ్య, సమ్మయ్య, బాజీసైదా, కిషన్‌రావు, సంపత్, రాచర్ల చంద్ర మోహన్ పాల్గొన్నారు. గడ్డం వంశీకృష్ణకు వద్దతుగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌పి 3, 3ఎ గనిపై సన్నాహక సమావేశం నిర్వహించారు.

ప్రతీ పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలి

జగిత్యాల డీఎల్‌పీఓ కనకదుర్గ



పెగడపల్లిలో ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అంటున్న డీఎల్‌పీఓ కనకదుర్గ

పెగడపల్లి, మే 7 : ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి పౌరుడు తమ ఓటును వినియోగించుకోవాలని జగిత్యాల డీఎల్‌పీఓ కనకదుర్గ పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంతో పాటు శాలపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను డీఎల్‌పీఓ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని , తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు వసతులు తదితర అంశాల గూర్చి వివరించారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్ రావు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీగా గెలిపించాలి

ధర్మపురి, మే 7: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ కోరారు. ధర్మపురి పట్టణంలోని హనుమాన్‌వీధి, ఎస్సీ, బీసీ కాలనీ, దుర్గాకాలనీలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచన మేరకు మంగళవారం ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం వంశీ కృష్ణకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు వేముల రాజేష్, జక్కు రవీందర్, నాయకులు సంగనభట్ల నరేందర్, చీపిరిశెట్టి రాజేష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, శ్రీనివాస్, సీపతి సత్య నారాయణ, అయ్యోరి మహేష్, పోచయ్య పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితుడికి అండగా ఎమ్మెల్యే

మల్యాల, మే 7: గల్ఫ్ ఏజంట్ చేతిలో మోసపోయి దుబాయిలో బందించబడిన మండలంలోని బల్వంతాపూర్‌కు చెందిన శ్రీనివాస్‌గౌడ్‌కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అండగా నిలిచారు. 20రోజులు క్రితం శ్రీనివాస్‌గౌడ్ దుబాయిలో తాను అనుభవిస్తున్న వేదనను సోషల్‌మీడియా ద్వారా తెలుపడంతో గ్రామానికి చెందని కాంగ్రెస్ నాయకుడు నక్క అనిల్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే సత్యం దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో ఎమ్మెల్యే ఎంబసీ అధికారులతో మాట్లాడి శ్రీనివాస్‌గౌడ్‌ను స్వదేశానికి పంపేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఇటీవల అతను క్షేమంగా తన ఇంటికి తిరిగి వచ్చాడు. దీంతో మంగళవారం మండలానికి వచ్చిన ఎమ్మెల్యేను ముత్యంపేటలో కలిసి శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపాడు. ఎమ్మెల్యే సహాకరంతోనే తాను స్వదేశానికి చేరుకున్నట్లు తెలిపాడు

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

రాయికల్, మే 7: పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని అయోధ్య గ్రామ బీఆర్ఎస్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రకటించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండారి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రాజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, కార్యదర్శిగా చొప్పదండి తిరుపతి, బీసీ సెల్ కార్యదర్శిగా పాలిక శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా రాజేష్, తిరుపతిలను నియమించారు. వీరికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

'దేశంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం'

జగిత్యాల టౌన్, మే 7: దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమైందని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలోని సత్రంలో మంగళవారం ఆర్య వైశ్యుల ఆత్మీయ అత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఆర్యవైశ్యులంతా ఒక్కతాటిపై ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. 45 ఏళ్లుగా జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన జీవన్ రెడ్డిని ఓటర్లు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మో హన్, మాజీ మున్సిపల్ చైర్మన్లు విజయ లక్ష్మి, నాగభూషణం, నాయకులు కృష్ణ, అనిత, రాజేందర్, ఉన్నారు.

బీజేపీని చిత్తుగా ఓడించాలి

టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

జగిత్యాల టౌన్, మే 7: దేశంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కొనసాగాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నర్సిరెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఇంధిరా భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉద్యోగాల కల్పనలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఫిర్ ఏక్ బార్ మోదీకా సర్కార్ అని నినదించడానికి బీజేపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. మోదీకా గ్యారంటీలో భాగంగా అచ్చేదిన్ అయేగాలో ఎవరికి అచ్చేదిన్ వచ్చిందో అందరికి తెలుసునన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో రూ. 25 లక్షల కోట్ల కార్పోరేట్ల బకాయిలు బ్యాంకులు రద్దుచేసే విదంగా నిర్ణయాలు తీసుకుందన్నారు. రైతుల సమ స్యలు పట్టించుకోని మోదీకి తగిన గుణపాఠం తప్పదన్నారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్ర లేని రాజకీయ పార్టీ నేడు దేశంలో పాలకులుగా కొనసాగడం శోచనీయమన్నారు. రాజకీయంగా, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం దేశంలో నిలబడాలంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాల్సిన బాధ్యత మనదేనన్నారు. ఈ సమావేశంలో పీసీసీ కార్యదర్శి బండ శంకర్, పీసీసీ సభ్యుడు గిరి నాగభూషణం, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మి, ఫ్లోర్ లీడర్ కల్లెపెల్లి దుర్గయ్య ఉన్నారు.

ఓటింగ్‌శాతం పెంచడానికి అధికారులు కృషిచేయాలి

జగిత్యాలరూరల్, మే 7 : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్‌శాతం పెంచడానికి పంచాయితీ కార్యదర్శులు కృషి చేయాలని జడ్పీ సీఇవో రఘువరణ్ అన్నారు. జగిత్యాల రూరల్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నర్సరీల పెంపకంతోపాటుగా కూలీల సంఖ్య పెంచాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీవో రవిబాబు, పర్యవేక్షకులు చౌడారపు గంగాధర్, ఏపీవో గంగా లక్ష్మణ్, పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

బీర్‌పూర్, మే 7: నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతుగా మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్‌పూర్ మండలంలోని కండ్లపెల్లి, చెర్లపల్లి గ్రామాలలోని లంబాడీ తండా, నాయుకపు గూడాలలో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ పర్వతం రమేష్, సరేందర్, శేఖర్, రాజన్న ఉన్నారు.

బీజేపీకి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జగిత్యాల టౌన్, మే 7 : రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రలు పన్నుతున్న బీజేపీకి రానున్న ఎంపీ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి చౌరస్తాలో మంగళవారం రాత్రి కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం సత్యం మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. బీజేపీ రిజర్వేషన్లను పూర్తిగా ఎత్తివేయాలనే కుట్రలను పన్నుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 45 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించి ఆయన గొంతును పార్లమెంట్ వినిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి బండ శంకర్, టీపీసీసీ సభ్యుడు గిరి నాగభూషణం, పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, నాయకులు జిల్లా గంగాధర్, చంద్రశేఖర్ గౌడ్, దుర్గయ్య, రమేష్ రావు, రాజు, జీవన్, అనిత, సుమ, సరిత, లత, శోభారాణి ఉన్నారు.



రోడ్ షో సమావేశంలో మాట్లాడుతున్న మేడిపెల్లి సత్యం

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల రూరల్, మే 7 : నిజామాబాదు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కోరారు. మంగళవారం మండలంలోని యూసుఫ్ నగర్, మోహన్‌రావుపేట గ్రామాలలో నిజామాబాదు ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా గ్రామాలలో కార్నర్ మీటింగ్‌లను నిర్వహించి ప్రచారం జరిపారు. రాష్ట్రం అభివృద్ధికి అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎంతో కృషి చేసాడని అన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

● బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కారు గుర్తుపై ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మయ్యపల్లి, కల్లూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి కేసీఆర్ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ నాయకులు పాల్గొన్నారు.


బీర్‌పూర్: బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా మంగళవారం బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి, కండ్లపెల్లి గ్రామాలలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. కొల్వాయి, కండ్లపల్లి గ్రామాలలో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కూలీలను కోరారు. ఆయన వెంటా కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావ్, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ, బీఆర్ఎస్ మండల అధ్యకులు నారపాక రమేష్, యూత్ అధ్యకులు గాజర్ల రామచంద్రం గౌడ్ ఉన్నారు.

జగిత్యాలరూరల్ : కేసీఆరే రైతులకు శ్రీరామరక్ష అని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి గ్రామంలో మంగళవారం జడ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోకబాపురెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ బస్సుయాత్ర వల్లే ప్రభుత్వం దిగొచ్చి రైతులకు రైతుబంధు నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు బాలముకుందం, నాయకులు రవీందర్‌రెడ్డి, మాజీసర్పంచులు రత్నమాల, నారాయణ పాల్గొన్నారు.











అక్రమంగా మొరం తరలింపు

● ఎక్స్‌కావేటర్, రెండు ట్రాక్టర్లు సీజ్

మెట్‌పల్లి, మే, 7: అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి హెచ్చరించారు. మంగళవారం మెట్‌పల్లి అనుబంధ గ్రామమైన రేగుంట శివారులోని మైసమ్మ గుట్ట నుంచి అక్రమంగా మొరం తవ్వి తరలిస్తుండగా పోలీసులు దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మైసమ్మ గుట్టను తవ్వడానికి ఉపయోగించిన జేసీబీ, తవ్విన మొరాన్ని తరలించడానికి ఉపయోగించిన రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టిన పూదరి నర్సాగౌడ్‌పై కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేశామన్నారు. పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన కొండపల్లి మారుతి ఇంట్లో అక్రంగా నిల్వ ఉంచిన ఐదు క్వింటాల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన మారుతీపై కేసు నమోదు చేసి పట్టుకున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు వివరించారు.



పోలీసులు సీజ్ చేసిన వాహనాలు

తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు

● మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, మే 7: అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ ధాన్యాన్ని తరలించడానికి చర్యలు చేపడతామన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత వడగళ్ల వానతో జరిగిన పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం విడుదల చేశామన్నారు. రైతు భరోసాపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి ఆపారన్నారు. రైతాంగానికి సంబంధించిన సమస్య ఉత్పన్నమైనప్పుడు ప్రభుత్వం స్పందిస్తుందన్నారు. తాను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో మాట్లాడానని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు.

వడదెబ్బతో నేత కార్మికుడి మృతి



బేతి కిష్టయ్య (ఫైల్)

సిరిసిల్ల క్రైం, మే 7: సిరిసిల్ల పట్టణంలోని గణేశ్‌నగర్‌కు చెందిన నేతకార్మికుడు బేతి కిష్టయ్య (70) వడదెబ్బకు గురై మంగళవారం మృతి చెందాడు. కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకారం... గణేశ్‌నగర్‌కు చెందిన బేతి కిష్టయ్య సాంచలు నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కిష్టయ్య ఆదివారం వడదెబ్బ తగిలి అస్వస్థత పాలయ్యాడు. కుటుంబ సభ్యులు నేత కార్మికుడిని చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పించారు. మంగళవారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. కిష్టయ్య భార్య రాజవ్వ, కూతురు మమత, కుమారుడు సంపత్ ఉన్నారు.

విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు కంట్రోల్‌రూం

గణేశ్‌నగర్, మే 7: జిల్లాలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించడానికి ఇన్‌చార్జి ఏఈ, సబ్ ఇంజనీర్‌లతో ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో రౌండ్ ది క్లాక్ కంట్రోల్ రూమ్ ప్రారంభించినట్లు ఎస్ఈ గంగాధర్ ఓ ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూం ఫోన్ నంబర్ 94408 11444లో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు. ఎవరైనా వినియోగదారుడు విద్యుత్ సరఫరా సమస్యను ఎదుర్కొంటే స్థానిక ఏఈని సంప్రదించాలని సూచించారు. ఏఈ నంబర్ సీసీ బిల్లులోఉంటుందని తెలిపారు. ఆ నంబర్‌కు ఫోన్ చేసి వారి సమస్యలను తెలియజేయాలన్నారు. అయినా సమస్య పరిష్కారం కాకపోతే కంట్రోల్ రూం నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

నగరంలో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసి చెట్ల కొమ్మలు, ఫ్లెక్సీ బ్యానర్లు విద్యుత్ వైర్లపై పడడంతో పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. అధికారులు, సిబ్బంది స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారని తెలిపారు. డీఈలు, ఏడీలు, ఏఈలు, క్షేత్రస్థాయి సిబ్బంది లైన్లపై పడిన బ్యానర్లను, చెట్ల కొమ్మలను తొలగించారన్నారు. మంగళవారం సాయంత్రం 6:30 గంటల వరకు నాలుగు 11/ కేవీ స్తంభాలు, తనుగుల వద్ద ఐదు స్తంభాలు దెబ్బతిన్నాయని తెలిపారు. వాటిని సరిచేసి త్వరలో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని చెప్పారు.

ఈత వనం దగ్ధం

మెట్‌పల్లి రూరల్, మే 7: మండలంలోని బండ లింగాపూర్ శివారులోని ఈతవనం మంగళవారం దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఈతవనంలోని చెట్లు పూర్తిగా కాలిపోయినట్లు గీత కార్మికులు తెలిపారు. ఉపాధి కోసం పెంచుకున్న ఈతవనంలోని చెట్లు కాలిపోవడంతో తమకు ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మల్యాల, మే 7: మండలంలోని రాంపూర్ శివారులో పేకాట ఆడుతున్న జగిత్యాలకు చెందిన అయిదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 26,930 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్‌రహీం తెలిపారు.





పోలీసు తనిఖీల్లో నగదు పట్టివేత



కరీంనగర్‌లో పట్టకున్న నగదును చూపెడుతున్న టూటౌన్ సీఐ విజయ్‌కుమార్

కరీంనగర్ క్రైం, మే 7: కరీంనగర్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలు లేని రెండు లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని కరీంనగర్ రెండో ఠాణా సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో భాగంగా అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో 2,57,870 రూపాయలు పట్టుబడినట్లు తెలిపారు. కరీంనగర్ కొత్తపల్లి హవేలీకి చెందిన మామిడాల సతీష్ వద్ద సరైన ఆధారాలులేని రెండు లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. పట్టుబడిన డబ్బును అధికారుల వద్దకు తరలించామని తెలిపారు.

హుజూరాబాద్‌లో..

● హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసులు మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.1.10లక్షల నగదు పట్టుకున్నట్లు టౌన్ సీఐ రమేష్ తెలిపారు. హుజూరాబాద్ మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన బొల్లవేని సమ్మయ్య ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తీసుకెళ్తుండగా రూ.1.10లక్షలు పట్టుకొని సీజ్ చేశామన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రూ.50వేల నగదు కంటే ఎక్కువ తీసుకెళ్లకూడదని, లేని యెడల నగదు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

మెట్‌పల్లిలో..

మెట్‌పల్లి: లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా నగదు తరలింపునకు తప్పనిసరిగా ఆధారాలను వెంట ఉంచుకోవాలని మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి సూచించారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఎస్సై చిరంజీవి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలను చేపట్టారు. తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా ద్విచక్ర వాహనంపై రూ.4లక్షల నగదును తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలను చూపించక పోవడంతో అతని వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకుని ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌కు అప్పగించినట్లు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని బస్ డిపో వద్ద తనిఖీల్లో ఎలాంటి రసీదులు లేకుండా రూ.1,47వేల విలువ గల 490 చీరలను వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా వ్యాపారరీత్యా లేదా ఆసపత్రితో పాటు ఏదైనా అత్యవసర పరిస్థితిల్లో రూ.50వేలకు పైగా డబ్బులు తరలిస్తే తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు, రశీదులు, ఆధారలతో డబ్బును తరలించాలని సూచించారు. తనిఖీలో పాల్గొన్న వారిలో కానిస్టేబుల్ మహేందర్, సిబ్బంది ఉన్నారు.

11న ఉమ్మడి జిల్లా మహిళల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, మే 7: ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలను ఈనెల 11న నిర్వహించనున్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సాయంత్రం 4 గంటల నుంచి ఎంపిక పోటీలను నిర్వహించనున్నామని ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డబ్ల్యూ గణపతి తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు, మంచిర్యాల జిల్లాలో ఈనెలలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళల ఫుట్‌బాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనుటకు ఆసక్తిగల క్రీడాకారణిలు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో మైదానంలో జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు అంతటి శంకరయ్యకు రిపోర్టు చేయాలని సూచించారు. వివరాలకు 9849114956 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఎస్సారెస్పీ ఉపకాలువలో ట్రాక్టర్ బోల్తా

● ఇద్దరు యువకుల దుర్మరణం



బోల్తా పడ్డ ట్రాక్టర్ కింద చిక్కుకున్న యువకులు



రాజేష్ (ఫైల్)



షేక్ హైమద్(ఫైల్)

మల్లాపూర్, మే 7: జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని హస్సేన్ నగర్ శివారులోని ఎస్సారెస్పీ డీ 29 ఉప కాలువలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ రాజేష్(25), షేక్ హైమద్(18)లు ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్యంపేటకు చెందిన రాజేష్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తండ్రి గతంలోనే మృతి చెందాడు. దీంతో తల్లిని పోషించాల్సిన బాధ్యత రాజేష్‌పై పడింది. ఇక హస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన షేక్ హైమద్ ఇటీవల పదో తరగతి పాస్ అయ్యాడు. మంగళవారం మండలంలోని ముత్యంపేట గ్రామ శివారులోని మామిడి తోట నుంచి హస్సేన్‌నగర్ గ్రామ శివారుకు మొరం తరలించేందుకు రాజేష్ వెళ్లాడు. రాజేష్‌తో పాటు హైమద్ కూడా తోడు వెళ్లాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఎస్సారెస్పీ డీ 29 కాలువలో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరూ ట్రాక్టర్ ఇంజన్ కింద చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామస్థులు గమనించి ఇరు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిలిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసపత్రికి తరలించారు. యువకుల మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్థులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో రాజేష్ తల్లి రోదిస్తున్న తీరు కంట తడి పెట్టించింది.

మానేరులో ఈతకు వెళ్లి ఒకరి మృతి

తిమ్మాపూర్, మే7: కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయంలో ఈతకు వెళ్లి ప్రమాదవశత్తు ఒకరు మరణించారు. స్థానికులు, ఎల్ఎండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం కరీంనగర్‌లో జరగాల్సిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ కోసం ఫ్లెక్సీలు కట్టేందుకు హైదారాబాద్ నుంచి సోమవారం పది మంది యువకులు కరీంనగర్ వచ్చారు. ఫ్లెక్సీలు కట్టిన తరువాత మంగళవారం మధ్యాహ్నం అందురు కలిసి దిగువ మానేరు డ్యాంలోకి ఈత కొట్టేందుకు వెళ్లారు. అందులో ఒక వ్యక్తి హైదారాబాద్, బాలనగర్‌లోని స్నేహపురి కాలనీకి చెందిన సింగారం రమేష్(28) ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ఎండి ఎస్సై చేరాలు వివరాలు సేకరించి మృతదేహన్ని కరీంనగర్‌లోని ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

శంకరపట్నం, మే7: అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలంలోని అంబాలాపూర్‌కు చెందిన గొల్లెన సమ్మయ్య (53) అప్పులు చేసి ఇల్లు నిర్మించాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్థాపానికి గురై ఈ నెల 6న ఇంటి వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు హుటాహుటిన 108వాహనంలో కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అప్పుల బాధతో ఒకరు..

వీణవంక,మే07:మండలంలోని వల్బాపూర్ గ్రామనికి చెందిన పోతరాజు పోచాలు(45) అప్పుల బాధతో పురుగల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసుల వివరాల ప్రకారం తనకున్నా వ్యవసాయ భూమిలో మొక్క జోన్నవరి పంట వేయగా సరైన దిగుబడి రాక బంధువుల వద్ద తెచ్చిన అప్పుల ఎలా తీర్చాలని జీవితం పై విరక్తి చెంది ఈ నెల 1వ తేదిన గడ్డి మందు త్రాగాగ చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ అసుపత్రికి తరలించగా చికిత్స పోందుతు మృతి చెందినట్టు తెలిపారు.మృతుని భార్య పోతరాజు సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

పొలాల్లో చెలరేగిన మంటలు

ఎల్లారెడ్డిపేట, మే 7: ఎల్లారెడ్డిపేట శివారులోని వ్యవసాయ పొలాల్లో మంగళవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పొలాల్లో మంటలు చెలరేగాయి. సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట కోసిన గడ్డితో పాటు రైతులకు చెందిన విద్యుత్ స్టార్టర్లు, సాగునీటి పైపులు, విద్యుత్ సర్వీస్ వైర్లు, పశు గ్రాసం కాలిపోయాయి. అప్రమత్తమైన రైతులు మంటలను ఆర్పి వేయడంతో భారీ ప్రమాదం తప్పినట్లయింది. వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతులు పేర్కొంటున్నారు.

జగిత్యాలలో చోరీ

జగిత్యాల టౌన్,మే7: పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌లో మంగళవారం చోరీ జరిగింది. దొంగలు లావణ్య అనే మహిళా ఇంట్లో చొరబడ్డారు. ఇంటి తాళాలు పగుల గొట్టి బీరువాలో ఉన్న తులంన్నర బంగారంతో పాటు రూ. 20 వేల నగదు అపహరించుకవెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

గల్ఫ్ కార్మికులను మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీ

● తెలంగాణ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్‌రెడ్డి

ధర్మపురి, మే 7: బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు గల్ఫ్ కార్మికులను మోసం చేశాయని తెలంగాణ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఆరోపించారు. ధర్మపురి పట్టణంలో టీపీసీసీ ఎన్నారై సెల్ ఇంటర్ నేషనల్ కన్వీనర్ మంద భీంరెడ్డితో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గల్ఫ్ బోర్డు, ఎన్నారై పాలసీ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేసి సీఎం రేవంత్‌రెడ్డి నిబద్ధత చాటుకున్నారన్నారు. గ్రామాల్లోని గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులు, గల్ఫ్ రిటనీలు వేసే ప్రశ్నలకు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమాధానం చెప్పే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. గల్ఫ్ దేశాలలో మృతి చెం దిన వలస కార్మికుల కుటుంబాలకు రూ 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిం పునకు కాంగ్రెస్ పార్టీ వేములవాడలో ప్రారంభించిందన్నారు. హైదరా బాద్‌లో జరిగిన గల్ఫ్ భరోసా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సీఎం గల్ఫ్ బోర్డు ఏర్పాటు, సమగ్ర ఎన్నారై పాలసీ గురించి స్పష్టమైన ప్రకటన చేసినట్లు ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్‌లో సౌదీ అరే బియా, కువైట్ దేశాల కాన్సులేట్లు ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. గల్ఫ్ కార్మికులను దోచుకున్న బీజేపీ ప్రభుత్వానికి కార్మికుల కుటుంబాలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. టీపీసీసీ ఎన్నారై సెల్ ఇంటర్ నేషనల్ కన్వీనర్ మంద భీంరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎమిగ్రేషన్ ఆఫీస్ ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికులను ఆదుకున్న అప్పటి కేంద్ర దివంగత మంత్రి వెంకటస్వామి సేవలను కొనియాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు గల్ఫ్ కార్మికులు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఎన్నా రై సెల్ ఇంటర్ నేషనల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎనగంటి హరీష్, మాదం వినోద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నరేష్‌రెడ్డి

ఆన్‌లైన్ రమ్మీకి బానిసై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

● రూ.12 లక్షల అప్పుతో మనోవేదన



పృథ్వీ(ఫైల్)

గంగాధర,మే 7: ఆన్‌లైన్ రమ్మీకి బానిసగా మారిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రూ.12 లక్షలు అప్పు చేసి తీర్చే మార్గం లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలానికి చెందిన నాగుల లక్ష్మణ్, లక్ష్మి దంపతులు 30 సంవత్సరాల క్రితం గంగాధర మండల కేంద్రంలోని మధురానగర్‌కు వచ్చి స్థిరపడ్డారు. వీరికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. లక్ష్మణ్ ఆటో నడుపుకుంటూ కూతురికి పెళ్లి చేయగా కుమారుడు పృథ్వీ(28)ని ఇంజనీరింగ్ చదివించాడు. పృథ్వీ హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం సాధించాడు. రెండు నెలల క్రితం ఉద్యోగం నిమిత్తం పృథ్వీ ఉత్తరప్రదేశ్ వెళ్లాడు. ఆన్‌లైన్ రెమ్మీకి అలవాటు పడిన పృథ్వీ స్నేహితుల వద్ద వివిధ కారణాలతో 12లక్షల రూపాయల వరకు అప్పు తీసుకున్నాడు. 15 రోజులుగా ఉద్యోగానికి వెళ్లకుండా రూంలోనే ఉన్నాడు. మొత్తం డబ్బులు పోవడంతో పాటు అప్పు తీర్చే మార్గం లేక మానసికంగా కుంగిపోయి శనివారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం రాత్రి మృతదేహం గంగాధరకు రావడంతో మంగళవారం దహన సంస్కారాలు పూర్తి చేశారు. తండ్రి ఆటో నడుపుతూ పిల్లలను ఉన్నతంగా చదివించగా ప్రయోజకుడై చేతికందిన కుమారుడు ఆన్‌లైన్ ఆటలకు బలవడంతో కుటుంబం శోకసంద్రంలో మునిపోయింది.

వైద్యుడిపై సస్పెన్షన్ వేటు

కోరుట్ల, మే 7: కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యుడు శ్రవణ్‌పై వైద్య విద్యాపరిషత్ సస్పెన్షన్ వేటు వేసినట్లు డీఎస్‌హెచ్ఎస్ జిల్లా అధికారిణి సుదక్షతన దేవి మంగళవారం తెలిపారు. గత నాలు రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై విచారణ జరిపి ఉన్నత అధికారులకు నివేదిక పంపడంతో వైద్య విదాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ అదేశాల మేరకు సస్పెండు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. వైద్యుడు శ్రావణ్ విధుల పట్ల నిర్లక్ష్యం కారణంగా అతడిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు.

బాలుడి కిడ్నాప్

● తప్పించుకొని ఇంటికి చేరిక

ఇల్లంతకుంట, మే 7: మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి రామ్ చరణ్ (12) అనే బాలుడి కిడ్నాప్ కలకలం సృష్టించింది. బంధువుల వివరాల ప్రకారం.. రామ్‌చరణ్ సోమవారం మధ్యాహ్నం జంగమరెడ్డిపల్లె మార్గంలోని ఫంక్షన్ హాల్ సమీపంలో క్రికెట్ ఆడడానికి వెళ్లాడు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఓ కారులో ఉన్నవారు పాల కేంద్రం ఎక్కడ ఉందని హిందీలో ప్రశ్నించారు. హిందీ వచ్చిన రామ్‌చరణ్ కారులో ఎక్కి చూపించడానికి వెళ్లాడు. పాల కేంద్రం వచ్చినా కారు ఆపకుండా వేగంగా వెళ్లింది. జంగమరెడ్డిపల్లె గ్రామం మీదుగా కొంతదూరంలో కారులో ఉన్నవారు మూత్ర విసర్జనకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన రామ్‌చరణ్ తప్పించుకొని ఇల్లంతకుంటకు చేరుకున్నాడు. సోమవారం రాత్రి ఇంటికి చేరిన బాలుడు తల్లి లత ఏడుస్తూ జరిగింది చెప్పాడు. దీంతో మంగళవారం పోలీసులకు సమాచారం అందించారు. బాలుడు చెప్పిన వివరాలు సేకరించి విచారణ చేస్తున్నామని ఎస్సై రాజుగౌడ్ తెలిపారు.

గాయపడ్డ యువకుడి మృతి

మెట్‌పల్లి, మే7: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన పట్టణంలోని బొల్లవేని రాజేష్(27) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై చిరంజీవి మంగళవారం తెలిపారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొల్లవేని రాజేష్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రాజేష్ స్నేహితుడు కట్ట మల్లేష్ పని ఉందని ఇంటి నుంచి తన వాహనంపై తీసుకెళ్లాడు. సాయంత్రం తిరిగి రాజేష్‌ను ఇంటి వద్ద వదలడానికి కట్ట మల్లేష్ తన ద్విచక్రవాహనం టీఎస్21ఎల్3367పై ఎక్కించుకుని బయలు దేరారు. ఈ క్రమంలో ఆరపేట శివారులోని శివాలయం వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం కింద పడింది. దీంతో రాజేష్‌కు తల, కాళ్లు, చేతులకు బలమైన గాయాలు తగలగా మల్లేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ప్రత్యేక వాహనంలో రాజేష్‌ను చికిత్స కోసం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఆసపత్రికి తరలించారు. రాజేష్ చికిత్స పొందుతూ సోమ వారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కొండగట్టులో భక్తుల రద్దీ



కొండగట్టులో భక్తులు

మల్యాల, మే 7: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం మంగళవారం భక్తులతో రద్దీగా మారింది. వేలాదిగా భక్తులు వేకువజాము నుంచే స్వామి వారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. అంజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకుని ఆలయంలో అభిషేకాలు, వ్రతాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్ ఇతర అధికారులు పర్యవేక్షించారు.

● అన్నదానానికి విరాళం

కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన దుంపనపల్లి సతీష్ విరాళం అందించారు. ఈ మేరకు రూ.50వేలను అన్నదానం ఇన్‌చార్జి రాజేందర్‌రెడ్డికి అందించాడు.

ప్రధాన మంత్రి మోదీ పర్యటనను అడ్డుకుంటాం

● ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

సిరిసిల్ల టౌన్, మే 7: వేములవాడ పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను అడ్డుకుంటామని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మోదీ పది సంవత్సరాల పాలనలో రూ.14,36,570 లక్షల కోట్లు ధనవంతులకు బ్యాంకుల నుంచి రుణాలను మోదీ మాఫీ చేశారని రైతుల రుణాలను మాత్రం ఒక్క రూపాయి మాఫీ చేయలేదని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వ దేశ సంపదను దోచి పెట్టడమే కాకుండా దేశ సహజ వనరులను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ఉద్యోగాల ఊసే మరిచారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నడిపించడం చేతకాక ప్రైవేటు పరం చేయడం వల్ల వాటిలో అమలైన రిజర్వేషన్లు రద్దు చేయబడ్డాయని అన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరిచారని ఆరోపించారు. దేవుడు మతం అని చెప్పే ప్రధాని, ఎంపీ బండి సంజయ్ దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి ఒక్క రూపాయి ఎందుకు మంజూరు చేయలేదో ఇక్క డి ప్రజలకు సమాధానం చెప్పాకే వేములవాడ పర్యటనకు రావాలని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇస్తే దేశ ప్రజల బతుకులు అధోగతిపాలు అవుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిగంటి వేణుగోపాల్, నాయకులు మోదనపల్లి సాయి, చొడారపు రాజు, దుబాల కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి

ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో మోసం



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న రైతులు



చందుర్తి సింగిల్ విండో ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

రాయికల్, మే 7: ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్ల తూకంలో తరుగు పేరుతో మోసం చేస్తున్నారని కుమ్మరిపెల్లి గ్రామ రైతులు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. తూకంలో ఒక సంచికి 41.100 కిలోల నుంచి 41.200 కిలోల వరకు తూకం వేస్తున్నారని, ధాన్యం మిల్లుకు చేరిన తర్వాత తరుగు పేరిట కిలో నుంచి 2 కిలోల ధాన్యాన్ని తరుగు తీస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ధాన్యం తూకానికి సంబంధించిన ఎలాంటి రశీదులు ఇవ్వడం లేదని, ఈ విషయమై సొసైటీ అధికారులను సంప్రదించగా దురుసుగా మాట్లాడారని తెలిపారు. తమకు న్యాయం చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుపతి, అంజయ్య, నవీన్, రెడ్డి, రాజేష్, రాజన్న, పవన్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నిరసన

చందుర్తి : చందుర్తి మార్కెట్ యార్డుకు చెందిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువస్తే తూకం వేయడం లేదని చందుర్తి మండల కేంద్రంకు చెందిన రైతులు సింగిల్ విండో ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి నెల 10 రోజులు దాటినా ఇప్పటివరకు తూకం వేయలేదన్నారు. కొన్ని రోజులు గన్ని సంచుల కొరత, ఆ తర్వాత లారీల కొరతతో కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కొనుగోలు వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. వర్షంతో లారీలు ఇటువైపు రాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. తూకం వేయకపోవడంతో కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు ధాన్యం నష్టపోయే ప్రమాదం ఉన్నందున వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు లింగాల రాజయ్య, మర్రి రాములు, లింగాల శ్రీనివాస్, పోతరాజు శ్రీనివాస్, లింగాల రాంప్రసాద్, సిరికొండ గంగయ్య, మేడిశెట్టి శంకర్, మార్త రాజు పాల్గొన్నారు.

డే కేర్ సెంటర్‌కు అనాథ వృద్ధుడు

ఎల్లారెడ్డిపేట ,మే 7: నా అనేవారు ఎవరూ లేని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అనాథ వృద్ధుడు పాకాల సుబ్బారావు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వృద్ధుల డే కేర్ సెంటర్‌లో మంగళవారం చేరాడు. కొంత కాలం క్రితం ఉపాధి నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా నుంచి సిరిసిల్ల పట్టణానికి ఆయన తన భార్య లక్ష్మీతో కలిసి వలస వచ్చాడు. ఇటీవల అతని భార్య లక్ష్మి అనారోగ్యంతో మరణించింది. భార్య చనిపోవడంతో సుబ్బారావు ఒంటరిగా మిగిలాడు. అతని దీనస్థితిని తెలుసుకున్న సిరిసిల్లకు చెందిన పాస్టర్ యోహన్ మండల కేంద్రంలోని తోటి పాస్టర్ మధుకు సమాచారం అందించాడు. అనాథ వృద్ధుడు సుబ్బారావు పరిస్థితిని స్థానిక మాజీ ఎంపీటీసీ బాలరాజు దృష్టికి తీసుకెళ్లాడు. దాంతో ఆయన వృద్ధుల డే కేర్ సెంటర్ కోఆర్డినేటర్ మమతకు పరిస్థితిని వివరించాడు. సుబ్బారావును డే కేర్ సెంటర్‌లో చేర్చుకున్నారు.

ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిని గుర్తించిన కుటుంబీకులు

కరీంనగర్ క్రైం, మే7: కరీంనగర్ తీగల వంతెనపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిని కుటుంబ సభ్యులు గుర్తించారని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. మృతుడు గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేటకు చెందిన గాజులపల్లి రాజనర్సు(42)గా కుటుంబ సభ్యులు గుర్తించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ నెల 5న ఎవరికీ చెప్పకుండా కరీంనగర్‌కు చేరుకుని జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి కొడుకు దిలీప్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

అభివృద్ధిపై దృష్టి సారించని బీజేపీ ప్రభుత్వం

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు జె వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్రకమిటీ సభ్యుడు జె వెంకటేష్

భగత్‌నగర్, మే 7: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించలేదని, మతోన్మాద పార్టీని ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు జె వెంకటేష్ అన్నారు. మంగళవారం నగరంలోని సీపీఎం కార్యాలయం ముకుందలాల్ మిశ్రాభవన్‌లో పార్లమెంట్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ అభివృద్ధిపై దృష్టిపెట్టకుండా కేవలం మతాన్ని అడ్డుపెట్టు కుని రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చుతామని బీజేపీ మంత్రులే బాహాటంగా ఉపన్యాసాలు ఇస్తున్నారన్నారు. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావుకు మద్దతు తెలుపుతూ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి మాట్లాడుతూ వామపక్ష పార్టీలు సీపీఎం, సీపీఐలకు గ్రామ స్థాయిలో కార్యకర్తలు ప్రజాసంఘాలు ఉన్నాయన్నారు. నిస్పక్షపాతం గాపేదల కోసం అనునిత్యం పోరాటాలు చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సదస్సులో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వామపక్ష పార్టీలు కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తామనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శిమిల్కూరి వాసుదేవరెడ్డి, మూసం రమేష్, రాములు, శివరాజ్, గీట్లముకుందరెడ్డి, వర్థవెంకటరెడ్డి, గుడికం దుల సత్యం, బీమాసాహెబ్, శ్రీనివాస్, ఎడ్లరమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గంటలు ఆలస్యంగా టీఎస్ ఎప్‌సెట్

● విద్యార్థుల తల్లిదండ్రుల అందోళన

తిమ్మాపూర్, మే7: ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ ఎప్‌సెట్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మే 7,8 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల కోసం, మే 9,10,11 తేదీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కొరకు పరీక్షలు ఉన్నాయి. అయితే కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు రెండు షిఫ్టులలో నిర్వహిస్తున్నారు. ఉదయం, మధ్నాహ్నం సెషన్‌లలో జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా ముగిశాయి. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఐయాన్ డిజిటల్ జోన్ పరీక్ష కేంద్రంలో మాత్రం సుమారు 1.50 నిమిషాలు మధ్యాహ్నం సెషన్ పరీక్ష అలస్యంగా ముగిసింది. మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరగాల్సిన పరీక్ష సుమారు రాత్రి 7.50కు వరకు కొనసాగింది. 6గంటలకు పరీక్ష ముగిసే సమయానికి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పరీక్ష కేంద్రం వద్దకు చేరుకొనే సరికి అధికారులు ఇంకా గంట సమయం పడుతుందని, పరీక్ష రాసేటప్పుడు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని, అందోళన చెందవద్దని తల్లిదండ్రులకు సూచించారు. దీంతో కొందరు విద్యార్థుల తల్లింద్రులు హైరానా పడి అన్‌లైన్ పరీక్ష 6గంటలకే ముగుస్తుందని, తమ పిల్లలు లోపల పరీక్ష రాస్తున్నారో లేదో అని ఆందోళనకు గురై ఐయాన్ డిజిటల్ జోన్ పరీక్ష కేంద్రం ముందు రాజీవ్ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. దీంతో రోడ్డుకు ఇరుపక్కలా పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం అయింది. విద్యార్థులు పరీక్ష రాసి సుమారు రాత్రి 7.50 అనంతరం బయటకు వచ్చారు. రాస్తారోకో వద్దకు తిమ్మాపూర్ సిఐ స్వామి, ఎల్ఎండి ఎస్సై చేరాలు తమ సిబ్బందితో చేరుకొని తల్లిదండ్రులతో మాట్లాడి ధర్నాను విరమింపచేశారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



దర్నా చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



పరీక్ష రాసి బయటికి వెళ్తున్న విద్యార్థులు

విద్యుత్ సరాఫరాలో అంతరాయం

గాలి దుమారంతో సాయంత్రం 4.20 గంటలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. జనరేటర్ కూడా సకాలంలో సహకరించక పోవడంతో సర్వర్‌తో పాటు సిస్టమ్స్ అగిపోయాయి. జనరేటర్ మరమ్మతులు చేసిన అనంతరం 5.30గంటలకు తిరిగి పరీక్ష ప్రారంభం అయి సుమారు 7.50 గంటల వరకు కొనసాగించారు. ఈ విషయమై ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండ్ శ్రీధర్‌రెడ్డిని వివరణ కోరగా వర్షం కారణంగా పరీక్ష కేంద్రం సమీపంలో పిడుగుపడి ఒక్క సారిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

● ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



ముత్యంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, మే 7: అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని గత శాసనసభ ఎన్నికల్లో ఆదరించినట్లే లోక్‌సభ ఎన్నికల్లో ఆదిరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును ఎంపీగా గెలిపించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని ముత్యంపేట, తాటిపల్లి, లంబాడిపల్లి, తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి, మానాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్లలో మోదీ, కేసీఆర్ ప్రభుత్వాలు ఏ ఒక్కరికీ ఇళ్లు, రేషన్‌కార్డు ఇవ్వలేదని వచ్చే జూన్ నుంచి నియోజక వర్గంలో 3500ఇళ్లకు ఒకే సారి ఇళ్లకు ముగ్గు పోస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట దొంగ ఆనందరెడ్డి, ఎంపీపీ పోతాని రవి, దారంఆదిరెడ్డి, వీరబత్తిని శోభరాణి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌గౌడ్, రాంలింగారెడ్డి, నేరెళ్ల సతీస్‌రెడ్డి పాల్గొన్నారు

పని చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకుందాం

ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

కోరుట్ల రూరల్, మే 7 : దేశ ప్రయోజనాల కోసం పని చేసే నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని మరోమారు కేంద్రంలో ఎనుకుందామని ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పైడిమడుగు గ్రామంలో నిజామాబాదు బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్‌కు మద్దతుగా స్థానిక బీజేపీ నాయకులతో కలిసి కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి మారుపేరని, గత ఎన్నికలో ఇచ్చిన హామీలు మరిచి పరిపాలన సాగిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో నిజామాబాదు ఎంపీగా అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూ సుఫ్‌నగర్ గ్రామ మాజీ సర్పంచ్ తుక్కారాంగౌడ్, చిన్న మెట్‌పల్లి ఎంపీటీసీ సభ్యుడు పంచరి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అన్నదాన సత్రానికి రూ. పది లక్షల విరాళం

కోరుట్ల, మే 7 : కోరుట్ల పట్టణానికి చెందిన పద్మశాలి సంఘ జాతీయ నాయకుడు సంకు సుధాకర్ తల్లిదండ్రుల పేర్ల మీద కాశీ విశ్వనాథ్ క్షేత్రంలో నిర్మాణం చేస్తున్న పద్మశాలి అన్నదాన సత్రానికి రూ. 10,00,000 లక్షలను విరాళం అందజేశారు. హైదరాబాదులోని పద్మశాలి సంఘ భవనంలో మంగళవారం జరిగిన సంకు సుదాకర్ జన్మదినం, షష్టిపూర్తి కార్యక్రమంలో భాగంగా కుల సంఘ సభ్యులకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి అన్నదాన సత్రానికి పదిలక్షల రూపాయలను ప్రకటించినట్లు తెలిపారు. సంఘర పెద్దలకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని సంఘం ఆధ్వర్యంలో చేయాల్సిన కార్యక్రమాల గురించి చర్చించి తీర్మానం చేసుకున్నాట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అపూర్వ సమ్మేళనంగా ఏర్పడ్డ పూర్వ విద్యార్థులు

రాయికల్, మే 7: రాయికల్ మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అప్పటి ఉపాధ్యాయులు తమ విద్యార్థుల అనుబంధాలను గుర్తు చేసుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేశ్వర్‌రావు, చీటి భూపతి రావు, రాజేంద్రప్రసాద్, మధు, సంజన, తిరుపతి, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ అన్నవేణి వేణు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలి


వెల్గటూర్, మే 7: ధర్మపురి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధిని చూసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆయనను ఎంపీగా గెలిపించాలని ఆయన సతీమణి కొప్పుల స్నేహలత కోరారు. మంగళవారం మండలం లోని వెల్గటూర్, జగదేవ్‌పేట, కోటిలింగాల గ్రామాలలో ఉపాధి హామి కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంచంద్రం గౌడ్, ఎంపీపీ లక్ష్మి, జూపాక కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ పాల్గొన్నారు.

పెగడపల్లి: పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి ఎం.పీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కూతురు నందిని అభ్యర్థించారు. పెగడపల్లి మండలంలోని వెంగళాయిపేట, పెగడపల్లి తదితర గ్రామాలలో మంగళవారం మండల నాయకులతో కలసి నందిని ఇంటింటికి, ఉపాధిహామీ పని ప్రదేశాల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, గోళి సురెందర్‌రెడ్డి, రాజేశ్వర్ రావు, సత్యనారాయణరావు పాల్గొన్నారు.

బుగ్గారం : మండల బీఆర్ఎస్ నాయకులు సిరికొండ గ్రామంలో ఇంటింటికీ, వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు గాలిపల్లి మహేష్, మాజీ మండల అధ్యక్షుడు సిర్నేనేని మల్లేష్, మండల కో అప్షన్ సభ్యులు అబ్దుల్ రహమన్ పాల్గొన్నారు.

గొల్లపల్లి : పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా ఆశీర్వదించాలని బీఆర్ఎ స్ స్థానిక నాయకులు ఓటర్లను ఓటు అభ్యర్థించారు. మంగళవారం గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ (పీడీ), రంగదాముని పల్లె తదితర గ్రామాల్లో స్థానిక పార్టీ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ శంకరయ్య, జడ్పీ టీసీ జలేందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ హన్మండ్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



మెట్‌పల్లిలోని పోలింగ్ స్టేషన్‌లను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి సాయిబాబా

మెట్‌పల్లి, మే, 7 : ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను త్వరగా ఏర్పాట్లు చేయాలని ప్రత్యేక అధికారి సాయిబాబా సూచించారు. మంగళవారం పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ మోహన్‌తో కలిసి పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన, చేయాలసిన వసతులను నమోదు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లకు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోనే వారిలో వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేశారు.

ఈయన వెంట మున్సిపల్ అధికారులు నాగేశ్వరరావు, అక్షయ్‌కుమార్, రత్నాకర్, సిబ్బంది ఉన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని రంగాల అభివృద్ధి'



వార్డు సభ్యురాలు అడెపు కమలతో కలిసి ప్రచారం చేస్తున్న జువ్వాడి

కోరుట్ల, మే 7 : కాంగ్రెస్ ప్రభుత్వతోనే అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 15వ వార్డులో వార్డు కౌన్సిలర్ అడెపు కమల-మధులతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నిజామాబాదు ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం జరిపారు. దేశంలో అన్ని వర్గాల అభివృద్ధిపై రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ కృషి చేసారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని బలపరిచి రాహుల్ గాంధీ ప్రదాన మంత్రిగా అయ్యే విధంగా ప్రజలు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : లోక్‌సభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి నిజామా బాద్ ఎంపీ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల నియోజక వర్గం పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని కొనరావుపేట గ్రామ శివారులో పనులు చేస్తున్న ఉపాదిహామీ కూలీలు, వెల్లుల్లలోని రైతులను కలిసి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారికి మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, పరధాం, లింగారెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: నిజామాబాదు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని జోగినిపల్లి, మోహన్‌రావుపేట గ్రామాలలో జీవన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించి ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తోట నారాయణ, కొంతం రాజం, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

కథలాపూర్, మే 7 : మండలంలోని సిరికొండ తాజా మాజీ సర్పంచ్ గాండ్ల వీణస్వామి సహా పలువురు మంగళవారం బీజేపీలో చేరారు. ఇప్పటి దాకా బీఆర్ఎస్‌లో స్వామి కొనసాగారు. అయితే నరేంద్రమోదీ సారథ్యంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూసి బీజేపీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్, భరత్ ఉన్నారు.

బీజేపీతోనే దేశ ప్రగతి సాధ్యం

మెట్‌పల్లి, మే, 7 : దేశ ప్రగతి భారతీయ జనాత పార్టీతోనే సాధ్య మవు తుందని, ప్రతి ఒక్కరు బీజేపీకి మద్దతు పలికి పార్టీ అభ్యర్థి ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు ప్రజలను కోరారు. మంగళ వారం పట్టణంలోని పలు వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, కౌన్సిలర్లు మర్రి పోచయ్య, చెట్లపల్లి మీనా, ఆనంద్, చింతల శేఖర్‌గౌడ్, లోలపు అనిల్, సుంకట విజయ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి రాజీనామా

కోరుట్ల, మే 7 : బీఆర్ఎస్ యూత్ పట్టణ ప్రదాన కార్యదర్శి పుప్పాల నాగరాజు పార్టీ పదవితో పాటు సభ్యత్వంకు రాజీనామా చేసినట్లు మంగళవారం ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియశీల రాజకీయాలలో చురుగా పాల్గొన్న నాగరాజు పార్టీ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామ పత్రంను జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ కుమార్‌కు పంపిచినట్లు తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల కలెక్టరేట్, మే 7: లోక్ సభ ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీ రాజం ప్రకటనలో సూచించారు. పోస్టల్ బ్యాలెట్ విని యోగానికి వేములవాడలోని నూతన లైబ్రరీ భవనం, సిరిసిల్ల గీతా నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

'కారు'కు ఇచ్చిన ట్రీట్‌మెంటే బీజేపీకి ఇవ్వాలి

● వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



గంభీర్‌పూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

కథలాపూర్, మే 7 : గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కారుకు షెడ్డుకు పంపిన ట్రీట్‌మెంట్‌నే ఈ ఎన్నికల్లో బీజేపీకి ఇవ్వాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తాండ్ర్యాల, గంభీర్‌పూర్, సిరికొండ, భూషణరావుపేట, చింతకుంట, పెగ్గెర్ల, ఊట్‌పల్లి గ్రామాల్లో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్నర్ సమావేశాల్లో మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి, మణిపూర్ నుంచి ముంబై దాకా పాదయాత్ర చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. పదేళ్ల కాలంలో బీజేపీ చేసిన ఘన కార్యమేమిటంటే ఆదానీ, అంబానీలకు దేశ సంపదన దోచిపెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి కనీసం నాలుగు మాసాలు కూడా కాలేదని ఇప్పుడే ఏదో జరిగిపోయినట్టు బీఆర్ఎస్ గగ్గోలు పెడుతోందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు చేరువవుతుంటే కన్నెర్ర చేయడం సిగ్గుచేటన్నారు. చింతకుంటలో చెదలు సత్యనారాయణ నాగలి చేతికి ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, ఉరుమల్ల చారి, జవ్వాజి చౌదరి, రేహాన్, గడ్డం స్వామిరెడ్డి, రాజరెడ్డి, చిన్నారెడ్డి, తిరుపతిరెడ్డి, మోహన్, మల్లేశ్, కట్ల శంకర్, చెదలు సత్యనారాయణ, గంగప్రసాద్, శ్రీహరి ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఎక్స్‌పైరీ డేట్ వచ్చింది

● అవినీతి, ఆస్తిపాస్తులపై సీబీఐ విచారణకు సిద్ధమా?

● ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, మే 7: అవినీతి, కుంభకోణాలు వారసత్వ పాలనతో దేశాన్ని భ్రష్టుపట్టించిన కాంగ్రెస్‌కు ఎక్స్పైరీ డేట్ వచ్చేసిందని బీజేపీ జాతీయప్రధాన కార్యదర్శి కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన నగరంలో విలేకరులతో మాట్లాడారు. తన ఆస్తిపాస్తులపై సీబీఐ విచారణ కోరేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, మీ ఆస్తి, అవినీతి, బినామీ ఆస్తులపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అంటూ సవాల్ విసిరారు. తాను సీబీఐకి లేఖ రాసేందుకు సిద్ధంగా ఉన్నానని, తన సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పెద్ద డ్రామా ఆర్టిస్టు అని, సీబీఐని రాష్ట్రంలోకి అడుగుపెట్టకుండా ఉత్తర్వులు ఇచ్చిన కేసీఆర్ తాను సుద్దపూసనని, మోదీ అరెస్టు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని చెబుతున్నారన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందన్నారు. దీనిపై ప్రశ్నిస్తే నరేంద్రమోదీపై ఆరోపణలు చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని, మచ్చలేని మోదీ 140 కోట్ల మందికి గ్యారెంటీ అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ కాస్తా రెండు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు. చివరకు ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోయిందన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ నేతలు డబ్బులు అడ్డగోలుగా ఖర్చు పెడుతూ గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా పోటీలోఉన్న అభ్యర్థులను బేరీజు వేసుకుని ఓటు వేయాలన్నారు.

కూలీల సంఖ్య మరింత పెంచాలి

కథలాపూర్, మే 7 : ఉపాధి హామీ కూలీల సంఖ్య మరింత పెంచి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని డీఆర్‌డీవో సంపత్‌రావు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇప్పటి దాకా పూర్తి చేసిన పనులకు సంబంధించి జరిగే సోషల్ ఆడిట్, ఓటింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన, వేసవిలో చేపట్టే పనుల ప్రణాళిక రూపొందించడం వంటి అంశాలపై సమీక్ష చేశారు. ఎంపీడీవో శంకర్, ఎంపీవో ప్రవీణ్, ఏపీవో రాజేంధర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

బీఆర్ఎస్ నేతల ప్రచారం

కథలాపూర్, మే 7 : మాజీ ఎంపీ, ప్రస్తుత బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని గంభీర్‌పూర్, భూషణరావుపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి గంభీర్‌పూర్‌లో ఇంటింటీ ప్రచారం చేపట్టారు. అదేవిధంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి భూషణరావుపేటలో తుమ్మల చెరువులో ఉపాధి హామి కూలీల వద్దకు వెళ్లి చల్ల ప్యాకెట్లు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మోసం చేస్తున్నాయని బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో వైస్ చైర్మన్ శీలం మోహన్‌రెడ్డి, జవ్వాజి శ్రీనివాస్, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, ముస్కు శ్రీనివాస్, శంకర్ ఉన్నారు.

గడ్డ వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలి

బుగ్గారం మే 7: పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్ చిన్నాపూర్, చందయ్యపల్లె గ్రామాల్లో మంగళవారం మండల నాయకులతో కలసి ఇంటింటికి, ఉపాధిహామీ పని ప్రదేశాలకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటి పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, నాయకులు సిగిరి అంజిత్ కుమార్, కోడిమ్యాల రాజన్న, కాశేట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీని ఎంపీగా గెలిపించాలని మంగళవారం కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే పనులను వివరించారు. ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారికి వివరించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సందీప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉద య్, గడ్డం నర్సయ్య, మూగల శ్రీనివాస్, సంతోష్, లక్ష్మి నారాయణ, కోటయ్య, సంతోష్, అజయ్, మల్లేష్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్



భాగ్యనగర్ కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వినోద్‌కుమార్

కరీంనగర్ టౌన్, మే 7: తాను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. మంగళవారం నగరంలోని భాగ్యనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం డివిజన్ ప్రముఖులు, ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వినోద్‌కుమార్ మాట్లాడారు. 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి గంగుల కమలాకర్ చేతిలో ఓటమిపాలైన బండి సంజయ్‌కుమార్ 2019లో ఎంపీగా పోటీచేసి సానుభూతి, మత విద్వేషాలను రెచ్చగొట్టి గెలిచారని విమర్శించారు. ఐదేళ్ళు ఎంపీగా ఉండి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తాను మంజూరీ చేయించిన జాతీయ రహదారులను అతడే తీసుకువచ్చానని చెప్పుకుంటున్నాడని విమర్శించారు. కనీసం జడ్పీ, మండల, మున్సిపల్ సమావేశాలకు కూడా హాజరుకాలేదన్నారు. అసెంబ్లీకి పోటీ చేసి ఓడి పోయి మళ్లీ ఎంపీగా పోటీ చేస్తున్నాడని తెలిపారు. ప్రజాసమస్యలు పట్టించుకోకుండా, అభివృద్ధికి ఎలాంటి నిధులు తేకుండా సానుభూతి, దేవుడి పేరు చెప్పి గెలువాలనుకుంటున్న సంజయ్‌కి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ప్రచారానికి వచ్చే ఆయనను ఈ విషయంపై నిలదీసి అడుగాలని కోరారు. మరోసారి తనను గెలిపిస్తే సింగాపూర్ తరహాలో కరీంనగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ట్రిపుల్ ఐటీ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

సిరిసిల్ల కలెక్టరేట్, మే 7: జిల్లాలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడవద్దని కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 20 వేల 761 మంది రైతుల నుంచి లక్షా 41 వేల 390 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతులకు రూ.200 కోట్ల పైగా చెల్లింపులు బ్యాంకు ఖాతాలో జమ చేశామని తెలిపారు.

ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వానికి నివేదించి మద్దతు ధరపై కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకుందాం

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు

కోరుట్ల, మే 7: ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు జీవన్‌రెడ్డిని నిజామాబాదు ఎంపీగా ఎనుకుందామని కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సంగరావు అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని జాతీయ రోడ్డును అనుకోని ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి జీవన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన అమీలను అమలు చేసాడని అన్నారు. ప్రస్తుత ఎంపీ అర్వింద్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ల్ ఎంబేరి నాగభూషణం, శ్రీనివాస్ నాయకులు శీలం వేణు గోపాల్, మధు, ప్రభాకర్, మేకల నర్సయ్య, సోగ్రబీ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న నర్సింగరావు

కాంగ్రెస్‌లో చేరిక

మెట్‌పల్లి రూరల్, మే 7 : మండలంలోని సత్తక్కపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ నల్ల విట్టల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం పార్టీలో చేరిన ఆయనతో పాటు అనుచరులకు కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో కొత్త, పాత అనే తారతమ్యం లేకుండా ప్రతీ ఒక్కరు నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గెలుపు కోసం పని చేయాలనిన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించండి

● బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే...

● మంత్రి పొన్నం ప్రభాకర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, మే 7: ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. మంగళవారం నిర్వహించాల్సిన కరీంనగర్ జనజాతర సభ వర్షం కారణంగా రద్దయింది. అనంతరం అదే సభావేదికపై మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సభ వర్షం కారణంగా రద్దయినా ప్రకృతి తమను ఆశీర్వదించిందన్నారు. సభకంటే ప్రజలకు ఎండవేడి నుంచి ఉపశమనం ముఖ్యమని అన్నారు. ఈ రోజు కురిసిన గాలివానలాగే కాంగ్రెస్‌కు ఓట్ల వాన కురుస్తుందన్నారు. ఉత్తరభారతదేశంలో మొదటి, రెండో దశలో బీజేపీకి వ్యతిరేక ఓటింగ్ వచ్చిన కారణంగానే మోదీ దిగజారుడు వాఖ్య లు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లాలో కృంగా ఉందని, బీజేపీ ఎంపీ బండి సంజయ్ వెంట ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎందుకు లేరని మంత్రి ప్రశ్నించారు. కరీంనగర్‌ను కోహినూర్ వజ్రంలా అభివృద్ధి చేస్తానంటూ, విజన్‌తో వస్తున్న వెలిచాల రాజేందర్‌రావును ప్రజలు గెలిపించాలని కోరారు.

బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసే అవకాశముందన్నారు. తన తండ్రి చివరి కోరిక మేరకు తాను ప్రజలమధ్య ఉండాలనుకుని ఎంపీగా పోటీ చేస్తున్నానని చెప్పారు. ఎటువంటి అవినీతి మచ్చలేని తనను ప్రజలు ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్‌ను కోహినూర్‌గా చేస్తానని హామీ ఇచ్చారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవాలు

చందుర్తి, మే 7: చందుర్తి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ 33వ వార్షికోత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకున్నారు. జడ్పీటీసీ నాగం కుమార్, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, భాశెట్టి భాస్కర్, మేడిశెట్టి రాజు, భైరగోని రమేష్, ఆలయ చైర్మన్ పోతరాజు రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.